విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 24 ఏప్రిల్ 2024 8పేజీలు

మురికివాడలు అభివృద్ధి చెందాలంటే

సిపిఐ అభ్యర్థి పి.మురళిని గెలిపించండి

సిపిఐ అభ్యర్థి పి.మురళి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎస్టీవి నగర్, న్యూ ఇందిరానగర్ ,ఎయిర్ బైపాస్ రోడ్డు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారాన్ని, సిపిఐ సీనియర్ నేత బి.తులసేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో

తిరుపతి జిల్లాలో ఐదవ రోజు 32 నామినేషన్ల దాఖలు

- పార్లమెంటుకు 5... అసెంబ్లీకి 27

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లాలో ఐదవ రోజైన మంగళవారం 32మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో పార్లమెంటుకు ఐదు మంది... అసెంబ్లీకి 27 మంది నామినేషన్లు దాఖలు చేశారు. తిరుపతి పార్లమెంటుకు విజయ్ కుమార్ జి.ఎస్.ఆర్.కె.ఆర్. (లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ), బి.భరణి బసు (అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్), సి.డేవిడ్ (ఇండియన్ బిలీవర్స్ పార్టీ), అక్కిలిగుంట మధు (జై హిందూస్థాన్ పార్టీ), కట్టమంచి ప్రభాకర్ (ఇండిపెండెంట్) నామినేషన్లు దాఖలు చేశారు. ఇక అసెంబ్లీకి సంబంధించి గూడూరు కు కార్లరమేష్‌బాబు (ఇండియన్ బిలీవర్స్ పార్టీ), మేరిగ మురళీధర్ (వైసీపీ), అన్నెం మల్లికార్జున్ (బీఎస్పీ), గొర్రిపాటి వెంకటేశ్వర్లు (జై భారత్ నేషనల్ పార్టీ), తాటిపర్తి బాబ (ఇండిపెండెంట్). ..సూళ్ళూ రు పేటకు నెలవల జగదీష్ (ఇండిపెండెంట్), కన్న ంబా కం హరికృష్ణ (కాంగ్రెస్)... చంద్రగిరికి సి.శ్రీ చరణ్ (ఇండిపెండెంట్), వెంకటమని ప్రసాద్ పులివర్తి (టీడీపీ), పత్తి పుత్తూరు విశ్వనాథ రెడ్డి (నబ భారత నిర్మాణ సేవ పార్టీ), ఎం. నీలకంఠ (జై హిందూస్థాన్ పార్టీ),

2లో

చిత్తూరు జిల్లాలో 5వ రోజు 22 నామినేషన్‌లు

పార్లమెంట్ స్థానానికి దాఖలైన 4 నామినేషన్లు : జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర - చిత్తూరు : సార్వత్రిక ఎన్నికలు - 2024కు సంబంధించి జిల్లాలో 5వ రోజు సోమవారం 22 నామినే షన్ల దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల వారీగా 5వ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి ఇ.రమేష్ ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ ఎం. జగపతి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఎన్. జయకర్ స్వతంత్ర్య అభ్యర్థి ,ఆర్. భూలక్ష్మి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ,పుంగనూరు అసెంబ్లీ నియోజక వర్గంలో వి. సురేష్ బహుజన సమాజ్ పార్టీ నగరి అసెంబ్లీనియోజకవర్గం .అరవచిట్టిబాబు నీతి నిజాయతి పార్టీ పి.రాకేష్‌రెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఉప్పు రవికుమార్ ,పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా , గాలిభాను ప్రకాష్ తెలుగు దేశం పార్టీ గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం లో డి.రమేష్ బాబు ,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ , వి. మునస్వామి థామస్ తెలుగు దేశం పార్టీ పి.గుణశేఖర్ సమాజ్ వాది పార్టీ

2లో

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో

గెలవడం ఖాయం

- టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన

విశాలాంధ్ర - తిరుపతి : చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్ని విన్యాసాలు చేసినా వాళ్ల కూటమి గెలిచేది లేదని, జగనన్న చేసిన మంచి పనులే మళ్లీ మమ్మల్ని గెలిపి స్తాయని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం జరిగిన ప్రచార కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.పేదలకు మంచి చేయాలన్న నిర్ణయానికే జగనన్న కట్టుబడి ఉన్నారని, పెత్తందారులకు ప్రాతినిథ్యం వహించడానికే, వాళ్లకు మంచి చేయడానికే చంద్రబాబు కూటమి కట్టాడనే విషయాలను పేద ప్రజలంతా గుర్తించారన్నారు.పెత్తందార్ల పోకడలు పోవా లంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేసుకో వాలని కృతనిశ్చయంతో పేద ప్రజలు ఉన్నారని,పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందన్నారు. తిరుపతిలో జనసేన పార్టీని మోస్తున్న టీడీపీ, బీజేపీ నాయకులకు ఎజెండాలేక, కేవలం జెండాలే మోస్తున్నారని ఎద్దేవా చేశారు. గాజుగ్లాస్ చూపిస్తూ ఓటు వేయమని అడుగుతూ, తిరుగుతు న్నారని వీళ్ల వెకిలి చేష్టలకు జనమంతా నవ్వు కుంటున్నారని దుయ్యబట్టారు.వీళ్లకు ఓటు ఎందుకు వేయాలని తమలో తాము ప్రశ్నించు కుంటున్నారని పేర్కొన్నారు.వీళ్లకు ఓట్లు వేయడం అంటే ద్రోహులు, మోసగాళ్లకు,అబద్ధాలకోరులకు ఓటు వేయడంతో సమానంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఐదేళ్లుగా జరగనంత అభివృద్ధి తిరుపతి లో జరిగిన కారణంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కే ఓట్లు వేస్తామంటున్నారు. జగనన్నకే ఓట్లు వేస్తామని తిరుపతిలో సామా న్యులు, మధ్యతరగతి ప్రజలు ముక్తకం ఠంతో ప్రకటిస్తున్నా రన్నారు. మా పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణ, అబి.మానాలే ఇందుకు నిదర్శనమన్నారు.

వడదెబ్బ పై...

నిర్లక్ష్యం వద్దు...?

జాగ్రత్తలు తప్పనిసరి - అత్యవసరమైతే వైద్యులను సంప్రదించాల్సిందే

- విశాలాంధ్ర ప్రతినిధితో పిహెచ్సి ప్రధాన వైద్యాధికారి సురేఖ



<u>విశాలాంధ్ర-వెదురుకుప్పం:</u>

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వల్ల జనానికి తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు.భానుడి భగభగ లకు జనం తల్లడిల్లిపోతున్న వైనం.ఇక చంటి పిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్న ధైన్యం.ఇప్పటికే కొం దరు మృత్యువాత పడుతున్న పరిస్థితుల నేపథ్యంలో వడదెబ్బ పై నిర్లక్ష్యం చేస్తే ప్రాణా పాయం ఉంటుందని,తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రధాన వైద్యాధికారి సురేఖ విశాలాంధ్ర ప్రతిని ధితో ఇలా...

వివరాలు 2లో

అకస్మిక తనిఖీలలో

రూ.9.64 కోట్ల బంగారు ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర-చిల్లకూరు: బూదనం టోల్ ప్లాజా వద్ద మంగళవారం చిల్లకూరు పోలీసు వారు జరిపిన అకస్మిక తనిఖీలలో 9.64 కోట్ల రూపాయల విలువ కలిగిన బంగారం మరియు వెండి ఆభరణాలు సరి అయిన పత్రాలు లేకుండా సీక్వెల్ లాజిస్టిక్ వారు నెల్లూరు నుండి తిరుపతి, మదనపల్లి మరియు చిత్తూరు నగరాలకు తరలిస్తున్న సమయంలో పట్టుకుని సిజ్ చేయడం జరిగింది అని గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. షుమారు 13 కేజీల బంగారు ఆభరణాలు, 22 కేజీల వెండి ఆభరణాలు ఉన్నాయి. ఆదాయపన్ను శాఖ వారికి అప్పగించడం జరుగుతుందని ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు. వారు తగు చర్యలు తీసుకుంటారన్నారు.

డ్వాక్రా మహిళలకు

అందని ...ఆసరా...

- మూడు నెలలు గడిచినా చేతికందని సొమ్ము

- ఆసరా కోసం 4672 మంది మహిళల ఎదురుచూపులు

విశాలాంధ్ర - పాకాల : డ్వాక్రా మహిళలకు అందాల్సిన నాలుగో విడత ఆసరా డబ్బులు ఇప్పటివరకు అందలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి మూడు నెలలు గడిచినా మండల వ్యాప్తంగా 536 డ్వాక్రా గ్రూపులలోని 4672 మంది మహిళలు ఆసరా సొమ్ములు అందక వాటికోసం ఆశగా ఎదురుచూ స్తున్నారు. వివరాల్లోకి వెళితే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానన్న హామీ మేరకు వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక డ్వాక్రా సంఘాలలోని మహి ళలకు అప్పటి వరకు ఉన్న రుణాలను వైయస్సార్ ఆసరా పేరుతో నాలుగు విడతల్లో అందజేస్తానని ప్రకటించి ఆ మేరకు నాలుగు విడతలుగా నిధులను విడుదల చేశారు. ఇందులో భాగంగా నాలుగో విడత వైయస్సార్ ఆసరా డబ్బులను జనవరి 23వ తేదీన బటన్ నొక్కి విడుదల చేశారు.అయితే మూడు నెలలు గడిచిన ఇంకా పాకాల మండలంలోని దాదాపు 50 శాతం డ్వాక్రా మహిళలకు ఆసరా సొమ్ము అందలేదు . పాకాల మండల వ్యాప్తంగా మొత్తం 1153 డ్వాక్రా సంఘాలు ఉండగా వీటిలో 10,182మంది సభ్యులున్నారు. వీరికి నాలుగో విడత ఆసరా ద్వారా 10, 46,73,777 రూపాయలు అందాల్సి ఉంది. అయితే ఇప్పటీవరకు 617 సంఘాలలో ఉన్న 5510 మంది మహిళలకు 5,51,60 ,444 రూపాయలు జమ అయ్యాయి. ఇంకా 536 సంఘాలలోని 4672 మంది మహిళలకు ఆసరా సొమ్ములు అందాల్సి ఉంది. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ డ్వాక్రా సంఘాలలోని మహిళలకు డబ్బు లు జమ కాగా ఓసి గ్రూపులలోని మహిళలకు డబ్బులు రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది, డ్వాక్రా గ్రూపులలోని మహిళల కులాల ఆధారంగా గ్రూపుల వర్గీకరణ జరిగింది. వివిధ కులాలకు చెందిన మహిళలు ఓకే గ్రూపులోఉన్నట్లైతే వారిలో మెజారిటీ మహిళలు ఏ కులానికి చెంది ఉంటారో ఆ గ్రూపును ఆ కులానికి చెందినదిగా వర్గీకరించినట్లు తెలుస్తోంది. ఆసరా డబ్బులు రాని వారంతా మూడు నెలలుగా ఆశగా

2లో

చిత్తూరు జిల్లాలో 5వ రోజు 22 నామినేషన్‌లు

(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు అసెంబ్లీ నియోజవర్గానికి ఎం.సి. విజయనంద రెడ్డి వై.యస్.ఆర్.సి.పి పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం కే. సంతోష్ కుమార్ విడుదలై చిరుతైగల్ కక్షి పార్టీ ఎం.వి. విజయ్ భాస్కర్ స్వతంత్ర అభ్యర్థి పలమనేరు అసెంబ్లీ నియోజవర్గానికిఏ. సుబ్రహ్మణ్యం - స్వతంత్ర అభ్యర్థి ,ఆర్.శోభబహుజన సమాజ్ పార్టీ ఎన్. పావని వై.యస్.ఆర్.సి.పి కుప్పం అసెంబ్లీ నియోజకవర్గానికికె.ఆర్.జే. భరత్ వై.యస్.ఆర్ సి పి గణేష్ , బహుజన సమాజ్ పార్టీ నీలమ్మ ,ఎన్. నాగరాజు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.

తిరుపతి జిల్లాలో ఐదవ రోజు 32 నామినేషన్ల దాఖలు

(మొదటి పేజీ తరువాయి) ఎం.ప్రభాకర్ (ఇండిపెండెంట్), ఎల్.ప్రసాద్ (జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ), సంజయ్ కుమార్ (ఇండిపెండెంట్)... తిరుపతికి షేక్ మహమ్మద్ గౌస్ (ఇండిపెండెంట్), ఆర్.జ్యోతి (ఇండిపెండెంట్), విశ్వనాథ్ బుడ్డోళ్ళ (ఇండిపెండెంట్), రంగూన్ శంకర్ (ఇండిపెండెంట్), ఆరణి శ్రీనివాసులు (జన సేన), ఎ.సత్యవతి (జనసేన), ఊటుకూరు సుబ్రమణ్యం (ఇండిపెండెంట్), అక్కిపల్లి కృష్ణవేణి యాదవ్ (భారత చైతన్య యువజన పార్టీ)...శ్రీకాళహస్తికి పి.రాజేష్ నాయుడు (కాంగ్రెస్), ఎం.నాగరాజు (ఇండిపెండెంట్), బి.శ్రీ పవిత్ర (వైసీపీ)...సత్యవేడుకు నూకతోటి రాజేష్ (వైసీపీ), విజయ్ కుమార్ జి. ఎస్ ఆర్ కె ఆర్ (లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ) నామినేషన్లు దాఖలు చేశారు. వెంకటగిరిలో ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు.

అందని ...ఆసరా...

(మొదటి పేజీ తరువాయి) బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ వెలువడడం, ఎన్నికల అనంతరం ఒకవేళ ప్రభుత్వం మారితే ఇక డబ్బులు రావేమోనని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు డబ్బులు వచ్చేలా చూడాలని డ్వాక్రా మహిళలు కోరుకుంటున్నారు. ఎన్నికల కోడ్ వలన ఆసరా నిధులు ఆగవు. : ఏ పి ఎం - కోమలాదేవి దీనిపై ఏపిఎం కోమలాదేవి వివరణ ఇస్తూ ఎన్నికల కోడ్ వలన డ్వాక్రా మహిళలకు రావాల్సిన ఆసరా డబ్బులు ఆగవని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముందే ఆసరా నిధులు విడుదల చేసిందని కావున నిధులు ఆగే సమస్య లేదన్నారు. ఆసరా నిధులు ఈ క్షణమైనా అకౌంట్లో జమ అయ్యే అవకాశం ఉందని దీనిపై డ్వాక్రా మహిళలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు.

నిర్లక్ష్యం వద్దు...?

(మొదటి పేజీ తరువాయి) ప్రతినిధి: వడదెబ్బ అంటే ఏమిటి ?డాక్టర్: వడదెబ్బ ను ఎండదెబ్బ అనికూడా అంటారు.ఎక్కువ ఉష్ణోగ్రత తాకిడికి గురైన కారణంగా శరీరం లోని వేడిని నియంత్రించే విధానం పూర్తిగా విఫలమై ప్రాణాపాయ పరిస్థితి కి చేరుకోవడమే వడదెబ్బ.ప్రతినిధి: వడ దెబ్బ లక్షణాలు ఎలా ఉంటాయిడాక్టరు: శరీరంలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే40.6సి లేదా అంతకంటే ఎక్కువ వేడి వల్ల జ్వరం, వికారం,చర్మం పొడిబారడం,నోరు తడిఆరడం,గుండె అధికంగా కొట్టుకోవడం,తలనొప్పి, విపరీతమైన బలహీనత, సొమ్మసిల్లి పడిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.ప్రతినిధి: తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించండిడాక్టరు: వడదెబ్బ తగిలిన వారిని ముందు చల్లని నీడ ప్రదేశానికి తరలించాలి.చల్లని ద్రావనాలు తాగించాలి.రోగికి పలుచటి వస్త్రాలు వుండేటట్టు చెయ్యడం.శరీర శీతలీకరణ అంటే తడి బట్టతో శరీరభాగాల్ని తుడవాలి. వడదెబ్బ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తే దగ్గర్లోని వైద్యులని సంప్రదించాలి.

ప్రతినిధి: వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంటుంది.

డాక్టరు: ముఖ్యంగా పసిబిడ్డలు అలాగే 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు,అధిక శరీర శ్రమ చేసేవారు,బీపీ, యాంటీ డిప్రెసెంట్స్,దగ్గు,దీర్ఘకాలిక రోగాలకు మందులు వాడేవారికి, ఎండలో తిరిగి అధిక ఉష్ణోగ్రతలు శరీరానికి ఎక్కువయ్యే వారికి వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ప్రతినిధి: వడదెబ్బతో మృతి చెందితే ప్రభుత్వం ఏరకంగా ఆదుకుంటుంది. డాక్టరు: వడదెబ్బతో మృతి చెందితే మండల పరిధిలో స్థానిక తహశీల్దార్,ఎస్సై,ప్రధాన వైద్యాధికారి ముగ్గురు కమిటీ కలసి ధ్రువీకరణ చెయ్యాలి.అనంతరం మృతదేహం ను పోస్టుమార్టం పంపి రిపోర్టు ఆధారంగా వడదెబ్బ భాదితులు గా గుర్తింపు జరుగుతుంది.ఆ నివేదిక ప్రకారం వడదెబ్బ తో మృతిచెందిన కుటుంబాలకు 50 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని వివరించారు.

అందుబాటులో ఉన్న వారిని ఆదరించండి

- బియ్యపు పవిత్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అందుబాటులో ఉన్న వారిని ఆదరించాలని వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి కోరారు. శ్రీకాళహస్తి మండలం కలవగుంటలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో తన తండ్రి బియ్యపు మధుసూదనరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వయ్యాల క్రిష్ణారెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సురేంద్రరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తు న్నామ న్నారు. తిరుపతి కలెక్టరేట్‌లో మంగ ళవారం ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌తో కలిసి ఈఆర్వోలు అదితిసింగ్, నిషాంత్‌రెడ్డి, రవి శంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీ వెంకట్రావు తదితర పోలీస్, రెవెన్యూ అధికారులతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ...గతంలో 90 శాతానికి మించి ఓటింగ్ పోలైన పోలింగ్ కేంద్రాలు... గత ఎన్నికల్లో శాంతి భద్రతల సంఘటనలు చోటుచేసుకున్న పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పరిగణనలోకి తీసుకోవాల న్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన వాటిలో సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, ఆర్డీవోలు సమన్వయంతో వాస్తవిక పరిస్థితులను అధ్యయనం చేయాలన్నారు. ఇక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ రోజున రూట్ సెక్టార్ అధికారులతో సంబంధిత పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరం మేరకు వీడియోగ్రఫీ ఏర్పాటు, కేంద్ర పోలీస్ బలగాలు మోహరింపు... వాటితోపాటు రాష్ట్ర పోలీసు బలగాలు ఉండాలని ఆయన సూచించారు. ఇక ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికలు ప్రశాం తంగా నిర్వహించుటకు ఇప్పటికే నాలుగు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకు న్నాయన్నారు. మరిన్ని బలగాలు జిల్లాకు రానున్నాయన్నారు. నిష్పాక్షిక ప్రశాంత ఓటింగ్ నిర్వహణకు నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

తెలుగుదేశం అభ్యర్థి థామస్ నామినేషన్

వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు.

జనసంద్రంగా జీడీ నెల్లూరు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున డాక్టర్ థామస్ నామినేషన్ దాఖలా చేశారు. మంగళవారం మండలంలోని నెల్లేపల్లి మిట్ట నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వచ్చారు. ఈయనతోపాటు ఈయనకు వెన్నుదన్నుగా చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు కదలి వచ్చారు. కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు రోడ్డుకు ఇరువైపులా ఉమ్మడి పార్టీ జండాలతో రెపరెపలాడాయి భారీ జన సందోహం మధ్య నామినేషన్ దాఖలా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు డు స్వామి దాస్, జిల్లా యాదవ సాధికార సంఘం అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్అలీ, వెదురు కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథం రెడ్డి, నాయకులు వెంకటరమణారెడ్డి, మోహన్ మురళి పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీ బొమ్మిదొడ్డ ,నీళ్ళకుంట గ్రామాలకు సంబంధించి నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని దైవ దర్శనం చేసుకొని ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు.ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి : వినుత కోటా



విశాలాంధ్ర-తొట్టంబేడు: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లె వరప్రసాద్ ను గెలిపించాలని జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం పొయ్య, పొయ్యకొత్తూరు, చిన్నసింగమాల గ్రామాల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ కి సైకిల్ గుర్తుకు.. పార్లమెంటు స్థానానికి బీజేపీ కి కమలం గుర్తుకి ఓటు వేయాలన్నారు. ఉమ్మడి ప్రభుత్వం లో పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, జనసేన, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శ్రీ కోదండరామ స్వామివారి తెప్పోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ కోదండరామస్వామి తెప్పోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి.ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల సేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు.సాయంత్రం 6.30 గంటలకు శ్రీసీతారామలక్ష్మణులు ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీరామచంద్ర పుష్కరిణికి చేరుకున్నారు. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో 9 చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని నారగల్లు పంచాయితీ రఘునాథపురం వద్ద గల పాల్యం కొండలు వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి పాద ముద్రలు గల దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి చిత్ర పౌర్ణమి ఉత్సవములను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అభిషేక కార్యక్రమం హనుమాన్ చాలీసా పఠనం భజన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అదే విధంగా సాయంత్రం గిరి ప్రదర్శన గావించారు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురప్ప నాయుడు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన బహుజన పార్టీ అభ్యర్థి

విశాలాంధ్ర - పుంగనూరు: 2024 సార్వత్రిక ఎన్నికలు మే 13 నా జరగనుండడంతో బహుజన సమాజ్ పార్టీ నుండి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి సురేష్ మంగళవారం రోజున నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి మధుసూదన్ రెడ్డికి అందించి నామినేషన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా బి సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభ్యర్థిగా బహుజన సమాజ్ పార్టీ నుండి నేను పోటీ చేస్తున్నానని మే 13న జరిగే ఎన్నికల్లో మా పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను వేడుకోవడం జరుగుతున్నది అన్నారు.

ఫిజికల్ సైన్స్ టీచర్ మాకొద్దంటూ విద్యార్థులు ధర్నా

విశాలాంధ్ర– సత్యవేడు: సత్యవేడు మండలం మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కామాంధు ఫిజికల్ సైన్స్ టీచర్ మాకొద్దంటూ మంగళవారం స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతోపాటు పలువురు గ్రామస్తులు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ సురేష్,ఆనందయ్య మాట్లాడుతూ స్కూల్లో ఫిజికల్ సైన్స్ టీచర్గా శ్యాముల్ జాన్ పనిచేస్తున్నారన్నారు. అయితే ఇక్కడ టీచరుగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు నుంచి బాలికల పట్ల టీచర్ శ్యాముల్ జాన్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే 2019లో బాలికల పట్ల శ్యాముల్ జాన్ ప్రవర్తన పై సంబంధిత ప్రధానోపాధ్యాయులకు గ్రామ యువకులు కొందరు మౌఖికంగా ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. దీనిపై అప్పట్లోనే టీచర్ల సమావేశం నిర్వహించి హెచ్ఎం సంబంధిత టీచర్కు హెచ్చరికలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఇంత జరిగిన టీచర్ శ్యాముల్ జాన్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం జరుగుతున్న విద్యా సంవత్సరంలో ఓ హాస్టల్లో నివసిస్తూ మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న ఓవిద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడినట్టు బయటపడడంతో దీనిపై సంబంధిత హాస్టల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చినబాబుకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టి తీసుకెళ్లడంతో గత ఏడాది సెప్టెంబర్లో శ్యామల జాన్ని సస్పెండ్ వేటు పడ్డట్టు గుర్తు చేశారు. తిరిగి 2024 జనవరిలో సస్పెన్స్ రద్దుచేసి ఇక్కడ మళ్ళీ పోస్టింగ్ ఇస్తూ డిప్యుటేషన్ పై సత్యవేడు బాలుర ఉన్నత పాఠశాలకు పంపడం జరిగింది అన్నారు. అయితే విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న నేపథ్యంలో మళ్లీ డిప్యుటేషన్ ఉత్తర్వులు రద్దు కావడంతో మంగళవారం మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలకు రావడం జరిగింది అన్నారు. అయితే మళ్లీ కామాంధుడు టీచర్ శ్యాముల్ జాన్ రాకను జీవించుకోలేక దీనిపై గ్రామస్తులు,విద్యార్థులు కోపద్రుక్తులై పాఠశాల ప్రాంగణంలో బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో సంబంధిత పాఠశాల హెచ్ఎం చినబాబు గ్రామస్తులను పిలిపించు కొని సమస్యను ఆరా చేశారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. తదనంతరం బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న కామాంధుడు టీచర్ సామ్యూల్ జాన్ మాకొద్దంటూ గ్రామస్తులు పలువురు పాఠశాల హెచ్ఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాము,రవి,సుధాకర్,రాజేష్,మోహన్,పరంధాం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న తోనే నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : భారతీయ సమాజంలో ప్రత్యేక స్థానం కలిగిన వెనుకబడిన కులంగా గుర్తింపబడిన నాయీ బ్రాహ్మణుల సాధికారత చంద్రన్నకే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన బిసి డిక్లరేషన్ లో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి ప్రకటించిన హామీ లను వివరిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి బలపరిచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించమని పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ ఏ గోపి, కో కన్వీనర్ డి కృష్ణమూర్తి, మహేంద్ర,రమేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మహేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మేరిగ నామినేషన్లో చిల్లకూరు నాయకులు

విశాలాంధ్ర–చిల్లకూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ కార్యక్రమంలో చిల్లకూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ యద్దల మదుసూదనరెడ్డి నాయకత్వంలో నాయకులంతా, మంగళవారం, ఐకమత్యంగా కలసి పాల్గొని విజయవంతం చేసారు. వేమారెడ్డి కుమార్, బుర్లా విష్ణువర్ధనరెడ్డి , యరటపల్లి చరణ్ రెడ్డి, పోలుబోయిన చెంగయ్య తదితరులు ఉన్నారు.

పదవ తరగతి ప్రథములకు ప్రోత్సహకాలు

విశాలాంధ్ర–చిల్లకూరు: పదవతరగతి ఫలితాలలో ఇటీవల అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు కమలకుమారి మరియు వాహిని రెడ్డిలు కలసి 15 వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందచేసారు. పదవీ విరమణ చేసిన కమలకుమారిని మరియు వారి భర్త క్రిష్ణమూర్తిలను ప్రధానోపాధ్యాయులు జాన్ పీటర్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపిలోకి జోరుగా వలసలు

విశాలాంధ్ర – పాకాల : పాకాల మండలంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు పోటెత్తుతున్నాయి. అధిక సంఖ్యలో వైసీపీ నేతలు టీడీపీలో చేరిపోతున్నారు.. సోమవారం రాత్రి కె. వడ్డేపల్లి పంచాయతీ కి చెందిన విశ్రాంత తహసిల్దార్, రమేష్ , తోటి హరిజనవాడకు చెందిన మహేష్, సుధీర్, చంద్ర, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివర్తి నాని అందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్న అందరి కోర్కెలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జడ్పిటిసి సంగా పద్మజా రెడ్డి, నాయకులు మదన్ మోహన్, నంగా బాబు రెడ్డి , సావిత్రి, ప్రదీప్ రెడ్డి, చెంగల్ రాయులు, వినోద్,చిన్న పాల్గొన్నారు.

నెలవల విజయ్ శ్రీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర – పెళ్లకూరు :మండలంలోని నెలబల్లి, చింతపూడి గ్రామం నందు నెలవల విజయ్ శ్రీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దామర ప్రసాద్ నాయుడు, కలవకోలు మునేష్, పరుశు రాం, ఉదయ నాయుడు ఆధ్వర్యంలో ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సుల్లూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, శిరసనంబేటీ విజయ్ భాస్కర్ రెడ్డి,రంగినేని కృష్ణయ్య, ఉయ్యాల ప్రవీణ్, మాజీ మంత్రి పరస వెంకటరత్నం హాజరయ్యారు. నెలవల విజయ శ్రీ మాట్లాడుతూ జరుగుతున్న 2024 అసెంబ్లీ ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి చోటేదామని తెలియజేశారు. బిజెపి ఎంపీ కమలంపై ఒక ఓటు వేసి పార్లమెంటుకు వరప్రసాదను పంపించాలని నెలవల విజయశ్రీ తెలియజేశారు. అత్యధిక మెజార్టీ 2024 సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ చంద్రబాబు నాయుడుకి గిఫ్టుగా ఇద్దామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి,పేరం రమేష్ నాయుడు, వట్టి కొండల శేఖర్ నాయుడు, పేరం మధు నాయుడు ,నూతలపాటి ప్రసాద్ నాయుడు హరి నాయుడు, యుగంధర్,కందముడి శివకుమార్, రాధా నాయుడు, కలవకోలు మునేష్, ఉదయ నాయుడు, రాము,వేలూరు రమణయ్య, మారాబత్తిన రామకృష్ణ, ప్రసాద్ రాజు, పరశురాం, మారాబత్తిన గురవయ్య, కే సురేష్, బిజెపి మురళి, నరసింహులు, ఆరూరు సుబ్రహ్మణ్యం,గణేష్ మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఎస్ సి ఫలితాలలో
ఉత్తమ ప్రతిభ చాటిన ప్రాస్పరో స్కూల్

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు ఎస్ఎస్ సి 2024 పరీక్షా ఫలితాల్లో గూడూరు పట్టణంలోని ప్రాస్పరో పాఠశాల ఉత్తమ ఫలితాలను పొందిందని స్కూల్ కరస్పాండెంట్ బి. దశరధరామ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గూడూరు పట్టణ టాపర్ గా మా పాఠశాలకు చెందిన జీవి. శైలేంద్ర నిలిచారన్నారు. 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన శైలేంద్రకు వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర – గూడూరు : ఎన్డీయే కూటమి అభ్యర్థులుగా తిరుపతి ఎంపిగా పోటీ చేస్తున్న డాక్టర్ వరప్రసాద్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ లకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి నాయకులు ఓటర్లను కోరారు. మంగళవారం గూడూరు పట్టణం తూర్పు వీధి, అరుకాళ్ల మండపం, పూలతోట ప్రాంతాల్లో బీజేపీ అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, బిజెపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను వివరించారు. ఈ ప్రచారంలో భాగంగా ఆధ్యాత్మిక గురువు సునీల్ కుమార్ నిర్వహిస్తున్న హనుమ జయంతి పూజా కార్యక్రమాల్లో పాల్గొని కూటమి అభ్యర్థులు గెలుపు కోసం పూజలు చేయించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ ప్రచారకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, పట్టణ యువ నాయకులు కే దయాకర్, పట్టణ ఓబీసీ అధ్యక్షులు.కటికాల సురేష్ పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థికి బహుమతి

విశాలాంధ్ర – ఏర్పేడు: మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండారుపల్లి నందు పదవ తరగతి విద్యార్థి మండల స్థాయిలో ప్రథమ స్థానం,జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు మండల విద్యాశాఖ అధికారి 2 దయాకర్ బండారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని జనని (592/600) అభినందించారు. అలాగే బండారుపల్లి ఉన్నత పాఠశాల లో 26 మందికి గాను 25 మంది ఉత్తీర్ణులయ్యారని, వారిలో టి వెంకటమ్మ 584మార్కులతో ఉత్తీర్ణులైరి. 11 మంది 500 పైగా సాధించి ఉత్తీర్ణులైన అందరికీ పాఠశాల అభినందనలు తెలియజేశారు.

ఆంగ్లభాషతో అధిక ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర – పాకాల : ఆధునిక కాలంలో ఆంగ్ల భాష నేర్చుకోవడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సురేంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ సురేంద్ర అధ్యక్షతన ఆంగ్ల భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆంగ్ల భాష ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఆంగ్ల భాష అధ్యాపకులు రమేష్ కుమార్ ఆంగ్ల రచయిత షేక్ స్పియర్ రచనల విశిష్టత, ఆయన జీవితం గురించి వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాసిలామణి, ఈశ్వర బాబు, ఆది శేఖర్ రెడ్డి, మోహన్ బెహరా ,మాధవి ,రమణమ్మ, చిట్టి కళావతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న కురుగొండ్ల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర – వెంకటగిరి: భారీ జనసందోహం నడుమ మన కురుగొండ్ల రామకృష్ణ ఎన్నికల ప్రచారం వెంకటగిరి రూరల్ మండలం నందు చిన్నన్నపేట, చిన్నవరెడ్డిపల్లి, కలవలపూడి, పల్లి పంచాయతీల నందు విస్తృతంగా ఎన్నికల ప్రచారం కొనసాగించిన నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ – జనసేన –బీజేపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం 30 వేల కోట్ల అప్పుల ఊబిలో కూడుకుపోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరల చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అమరావతి రాజధాని నిర్మాణం జరగాలంటే దీనికి సమర్థుడు చంద్రబాబు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంగోటు నాగేశ్వరరావుర్ రూరల్ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి పట్టణ అధ్యక్షుడు శ్రీ రామదాసు గంగాధరం పుసుగొటి విశ్వనాథం, పులిగుల్లు రాజేశ్వరరావు బేరం రాజేశ్వరరావు బాబు నాయుడు. అవర్ సత్యనారాయణ మగ్గం వెంకటాచలం నక్కల వెంకటేశ్వర్లు, కవికె ప్రసాద్ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ,జనసేనపార్టీ, భారతీయ జనత పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

'హేమచంద్రారెడ్డి ఆరోపణలు అవాస్తవం'

– ఈవో ఎస్వీ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి చెందిన వెండి పూజా సామాగ్రి తన ద్వారా బెంగళూరులో విక్రయించారని హేమచంద్రారెడ్డి అనే వ్యక్తి చేసిన ఆరోపణలు అవాస్తవమని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హేమచంద్రారెడ్డికి, ముక్కంటి ఆలయానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. భక్తులు ఇచ్చే ఆభరణాలు ఎప్పటికపుడు అధికారికంగా లాకర్లలో భద్రపరుస్తామని ఆయన తెలిపారు. ఆలయం ఎపుడూ నిఘా కెమెరాల నీడలో ఉంటుందన్నారు. భద్రతా సిబ్బందికి తెలియకుండా ఏదీ కూడా బయటకు తీసుకుని పోలేరన్నారు. ఆలయ ఆభరణాలు అన్నీ భద్రంగా ఉన్నాయని... హేమచంద్రారెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ముక్కంటి భక్తులు ఇది గమనించాలని ఈవో నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

అట్టహాసంగా పోతుగుంట రాజేష్ నామినేషన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'ఇండియా' కూటమి శ్రీకాళహస్తి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు మంగళవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణుతు ఇందులో పాల్గొన్నాయి. పోతుగుంట రాజేష్ నాయుడు శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలోని తన స్వగృహం నుంచి వందలాది మంది తో కలసి ప్రదర్శనగా బయలుదేరారు. ముత్యాలమ్మగుడివీధి, పెళ్లిమండపం, నగరివీధి, భేరివారిమండపం, బజారువీధి, సన్నిధివీధి, జలవినాయకుడు, పొన్నాలమ్మగుడి మీదుగా ఈ ప్రదర్శన ఆర్డీవో కార్యాలయం చేరుకుంది. అక్కడ పోతుగుంట రాజేష్ నాయుడు తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. బత్తయ్యనాయుడు, సీపీఐ నేతలు జనమాల గురవయ్య, చిన్నం పెంచలయ్య, వైఎస్ మణి, మించల శివకుమార్‌బీ రొడ్డా గోపి, మోహన్ రెడ్డి, కార్తీక్, రమేష్, మురళి, మల్లి, రాజయ్య, సుబ్రహ్మణ్యం, సీపీఎం నేతలు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం మండలంలో...

వైఎస్ఆర్సీపీలో వలసల జోరు

– టీడీపీని వీడిన 20 కుటుంబాలు.. వైసీపీలో చేరిక

విశాలాంధ్ర – రామచంద్రాపురం : మండలంలోని వైఎస్ఆర్సీపీ రోజు రోజుకు బలం పుంజుకుంటోంది. చంద్రగిరి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి మద్దతుగా నిలిచేందుకు టీడీపీ నుంచి వలసల జోరు ఊపందుకుంది. మంగళవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో రామచంద్రాపురం మండలం.. కొత్త వేపకుప్పం పంచాయతీ పరిధిలోని 20 కుటుంబాలు పార్టీ కండువాలు కప్పుకున్నారు. వారంతా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జై కొట్టారు. పల్లెల ప్రగతికి కృషి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నామని తెలియ జేశారు. మా పట్ల, వైసీపీ పాలన పట్ల ఎంతో నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు.టీడీపీ నుంచి వైయస్ ఆర్సీపీలో చేరిన వారిలో నాగేశ్వర్ రెడ్డి, సాంబశివ రెడ్డి, రాజా రెడ్డి, నరేష్, శంకరయ్య, రామకృష్ణ రెడ్డి,చంద్రరెడ్డి,దామురెడ్డి,దేవరాజులురెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హిమల్ రెడ్డి, చరణ్ , కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం

విశాలాంధ్ర – తిరుపతి : చిత్రాపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం మంగళ వారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, ఆండాల్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామి, విష్వక్సేనులవారు తొమ్మిది మంది దేవేరులతో ఊరేగింపుగా తనపల్లి రోడ్డులో గల పొన్నకాల్వ మండపానికి ఊరేగింపు చేరుకున్నారు.అనంతరం అక్కడ ఉదయం 9 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్ళతో స్వామి, అమ్మవార్ల ఉత స్వవర్లకు అభిషేకం చేశారు. అనంతరం సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఊంజలసేవ, ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత సాయంత్రం 5 గంటలకు శ్రీగోవిందరాజస్వామివారు అక్కడినుండి బయలుదేరి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. గోవిందరాజస్వామివారు వచ్చే సమయంలో అమ్మవారి ఆలయంలో ఒక తలుపు మూసి ఉంచుతారు. బావగారైన గోవిందరాజస్వామి వారు వచ్చారని పద్మావతి అమ్మవారు లోపలి నుండి ఆసక్తిగా తొంగి చూస్తారని, అందుకే ఆలయం ఒక తలుపు మూసి ఉంచుతారని పురాణాల ద్వారా తెలుస్తోంది. అక్కడ పూజాధికాలు ముగించుకుని గోవిందరాజస్వామివారు ఊరేగింపుగా ఆలయానికి బయలుదేరారు. రాత్రి 8 గంటలకు తిరిగి శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకోవడంతో పొన్నకాల్వ ఉత్సవం ముగుస్తుంది.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈఓ ముని కృష్ణారెడ్డి, సూపరి ంటెండెంట్లు నారాయణ, మోహన్ రావు, ఇతర అధికా రులు, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బియ్యపు పవిత్రారెడ్డి నామినేషన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి వైసీపీ అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే వైసీపీ అభ్యర్థులుగా బియ్యపు మధుసూదనరెడ్డి, ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ముందు జాగ్రత్త చర్యగా బియ్యపు పవిత్రారెడ్డి కూడా తాజాగా నామినేషన్ దాఖలు చేశారు.

బీజేపీకి మన్నేపల్లె రాజా రాజీనామా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మన్నేపల్లె రాజా ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో తాను బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేశానని ఆయన తెలిపారు. అయితే ఇటీవల కాలంలో బీజేపీ లోకి కొత్తవారు రావడం తనలాంటి సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మన్నేపల్లె రాజా తన ప్రకటనలో పేర్కొ న్నారు. తనతో పాటు బి.అనిల్, వెంకట ముని, మోహనకృష్ణ, వెంకటేష్, మంగయ్య, పరమేష్, లోకనాథం కూడా రాజీనామా చేశారని ఆయన తెలిపారు.

29న శ్రీకాళహస్తికి నందమూరి బాలకృష్ణ రాక..?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సినీ హీరో, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఈ నెల 29వ తేదీ సోమవారం శ్రీకాళహస్తికి రానున్నారని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సమాచారం వచ్చింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నందమూరి బాలకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నారు. నందమూరి బాలకృష్ణ పర్యటన గురించి అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఒక రోజు అటు ఇటు అయినా బాలకృష్ణ తప్పకుండా శ్రీకాళహస్తికి వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని టీడీపీ శ్రేణులు తెలిపాయి.

ద్విచక్ర వాహన మెకానిక్‌ల

సమస్యలు పరిష్కరిస్తాం: టిడిపి

విశాలాంధ్ర –చిత్తూరు : చిత్తూరు నగరంలోని ద్విచక్ర వాహన మెకానిక్‌ల సమస్యలను పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, కాజురు బాలజీలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని గిరింపేటలో ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో చిత్తూరు నగరంలోని ద్విచక్ర వాహన మెకానిక్ లతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనం మెకానిక్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం అధ్యక్షుడు పురుషోత్తం, ప్రదాన కార్యదర్శి జాకీర్, ఉపాధ్యక్షుడు రవి లు తమ సమస్యల్ని ప్రస్తావించారు. తమకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. దుకాణాలు ఏర్పాటుకు తగిన స్థలాన్ని మున్సిపల్ పరిదిలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే ద్విచక్ర వాహన మెకానిక్ ల సమస్యలు పరిష్కరించి, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం నేతలు గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు లని ఘనంగా సత్కరించి, తాము టీడీపీకి మద్దతు ప్రకటించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గురజాల మహదేవ్ సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, మినిలారి ఒనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరనాథ్, సంఘం నేతలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నామినేషన్‌కు వెళ్లిన నగరం నాయకులు

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటినగరం మండలం నుంచి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డి.రమేష్‌బాబు మంగళవారం గంగాధర్ నెల్లూరు లో నామినేషన్ వేశారు. కార్వేటి నగరం మండల నాయకులు మన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దినకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, యుగంధర్ నాయుడు తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

విశ్వం స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జీవకోనలోని విశ్వం హై స్కూల్లో మంగళవారం యూకేజీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం. కృష్ణారెడ్డి,విద్యాసంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, అకాడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి హాజరై, పిల్లలకు ప్రశంసా పత్రాలు అందించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అలాంటి బాలలకు తొలిమెట్టైనా ఈ కిడ్స్ లో మంచి శిక్షణ పై తరగతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు,ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులకు పరిశోధనాత్మక సమాచారం అందిస్తూ వారిలో ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్న

విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ విశ్వ నాథ్ రెడ్డి కు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు వినూత్న అంశాలను తెలియజేస్తూ వారిలో ఉత్సాహం నింపాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ థామస్ నామినేషన్‌కు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్ మంగళవారం నామినేషన్ గంగాధర్ నెల్లూరు లో వేశారు. ఈ సందర్భంగా కార్వేటినగరం మండలం నుంచి టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ థామస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుతున్నారని కార్యదర్శి జనార్ధన్ రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసీ సంఘ నాయకుడు రవి యాదవ్లు పేర్కొన్నారు. నామినేషన్ కు కార్యకర్తలు ఎండలు లెక్కచేయకుండా ద్విచక్ర వాహనాల్లో వెళ్లడం జరిగింది. దాదాపుగా మండల్ నుంచి 2000 మంది పైగా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, టిడిపి నాయకులు దాసరి గణేష్, బీగాల రమేష్ , కుప్పారెడ్డి, జగన్నాథం, గోవిందస్వామి, సోమశేఖర్ యాదవ్, ధనంజయరాజు, రాజేందర్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, గురువర్మ, ధనగిరి, మోహన్, ప్రకాష్, రుక్కు బాబు వేలాయుధం, దయానిధి, తిరుమలయ్య, కే ప్రసాద్, పరంధాం,, జనసేన ఇంచార్జ్ యుగంధర్, శోభన్ బాబు, రూప్ కుమార్, రాఘువ, బిజెపి నాయకుడు రాజశేఖర్, రాజేంద్ర, తదితరులు. పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే కూటమే

మైనారిటీల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది - గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు: మైనారిటీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్డీయే కూటమికే దక్కుతుందని, రాష్ట్రపతి పదవిలో అబ్దుల్ కలాంను కూర్చోబెట్టింది టిడిపి అదినేత అప్పటి కూటమి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడని మాజీ ఎమ్మెల్యే ఎన్ పి వేంకటేశ్వర చౌదరి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు చెప్పారు. ఈ మేరకు సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ముస్లిం మైనారిటీ మోర్చా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశారని, మైనారిటీ వర్గాలు కూటమికి దగ్గర అవ్వడాన్ని వైసిపి నేతలు జీర్ణించుకోలేక ప్రలోభాలకు తెర లేపారని, మత కల్లోలాలు సృష్టించాలని వైసిపి నేతలు రెచ్చగొడుతున్నారని, ఈ ప్రలోభాలకు లొంగకుండా మైనారిటీలు కూటమి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. అనంతరం మైనారిటీ మోర్చ నాయకులు కూటమిని అధికారంలోకి తీసుకువస్తామని, తమ ఓట్లను ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు వేస్తామని స్పష్టం చేసి, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యుడు షంషీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి మస్తాన్, బీజేపీ చిత్తూరు అసెంబ్లీ ఇంచార్జి మోహన్ నాయుడు, ముస్లిం మైనారిటీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బల్లవోలులో టిడిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం స్థానిక నాయకులు సీనియర్ నాయకులు దువ్వూరు క్రిష్ణారెడ్డి మరియు యువనేత దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమం కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఓటరు మహారాజులందరూ తనకు ఓటు వేసి మద్దతు పలకాలని ఆభ్యర్థించారు. మరో ఓటు బిజేపీ యంపి అభ్యర్థి వెలగపల్లి కి వేయాలని కోరారు. మండలపార్టీ అధ్యక్షుడు ఉఛ్చూరు వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు

కళ్యాణపురం చెరువు కాలువకు సర్వే

- విశాలాంధ్ర దినపత్రికను అభినందించిన కళ్యాణపురం గ్రామ ప్రజలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలోని కళ్యాణపురం గ్రామపంచాయతీకి చెందిన పద్మావతి నగర్ బండమీద ఇల్లు పక్కనే ఉన్న చెరువుకు సంబంధించిన కల్లు కాలువలను దర్జాగా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పైపులు పూచడంతో రెవిన్యూ శాఖ అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు కళ్యాణపురం గ్రామ పంచాయతీ స్థానికులు ఓర్వ కాలువ ఉండగా మండల రెవెన్యూ అధికారులు హస్తం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో చేతులు కలిపిన పెద్ద ఎత్తున నగదు ముట్టిందని స్థానికులు గట్టిగా ఆరోపణ వినిపిస్తున్నాయి ఎన్నడూ లేని విధంగా ఈ రోజుల్లో అందులో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఇవన్నీ పక్కనపెట్టి ప్రభుత్వ కాల్వలను వంకను వాగులు కాపాడాల్సిన రెవిన్యూ అధికారులే రియల్ ఎస్టేట్ కి వారు అమ్ముడుపోతున్నారు దీనిపై జిల్లా ఎన్నికల కమిషనర్ సంబంధించిన శాఖ అధికారులు క్షుణ్ణంగా రికార్డులు పరిశీలించి సర్వే నిర్వహించారు ఆ కాలవను పూడ్చడానికి వీలులేదని రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారంకు తెలిపారు ఎలాంటి అందులో మరమ్మతులు చేపట్టకూడదు కళ్యాణపురం చెరువు నుండి ఎరుకబట్టి చెరువు వరకు కాలువను పారుదలుగా చేయాలని గ్రామ ప్రజలు చిన్న సన్న కార్ రైతులు రైతన్నలు కోరుతున్నారు జిల్లా కలెక్టర్లకు ఓ విశాలాంధ్ర పత్రిక ద్వారా ధన్యవాదాలు తెలిపారు అలాగే రైతన్నలు గ్రామ ప్రజలు విశాలాంధ్ర విలేకరిని అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరయ్య వార్డ్ మెంబర్ చుట్టుపక్కల స్థానికులు గ్రామ పంచాయతీ ప్రజలు హర్షించారు.

బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ నామినేషన్ కార్యక్రమాన్ని

విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పుంగనూరు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 13న జరిగే ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గ బీసీవై పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఈనెల 25వ తేదీన ఎన్నికల ఆర్వో కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నాడంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం రోజున పట్టణంలోని ఒకటి రెండు మూడు నాలుగు వార్డులలో ప్రచారం చేయడం జరిగింది అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో చెరుకు గుర్తుపై ఓటు వేసి రామచంద్రా యాదవును గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ బీసీ పార్టీ కరపత్రాలను పంచి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీవై పార్టీ నాయకులు సామ మూర్తి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న అవినీతి సామ్రాట్ ను గద్దెకించే విధంగా ప్రతి ఒక్కరూ బీసీవై పార్టీకి మద్దతు తెలపాలని కోరుతు న్నామన్నారు రౌడీయిజం గుండాయిజం దుర్మార్గాలు దౌర్జన్యాలు చేస్తున్న వైయస్సార్ పార్టీ నుండి ప్రజలకు విముక్తి కలిగించడం కోసం రామచంద్రా యాదవ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు అంతేగాక నియోజకవర్గ పరిధిలో ఉన్న పాడి రైతులకు పాడి పరిశ్రమలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇంటింటా ఒక పాడి ఆవును కూడా రైతులకు అందించడం జరుగుతుందని నిరుద్యోగ యువతకు పతాంజలి లాంటి పెద్ద పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ఇవన్నీ కావాలంటే బీసీవై పార్టీని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో రామచంద్ర యాదవ్ కు చెరుకు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షుడిగా

రిటైర్డ్ డిఎస్పి సుకుమార్

విశాలాంధ్ర - పుంగనూరు: ఎన్‌డిఏ కూటమి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి రామచం ద్రారెడ్డిని పట్టణానికి చెందిన రిటైర్డ్ డిఎస్పీ సుకుమార్ మంగళవారం రోజున మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగింది వాల్మీకి సంఘంలో రిటైర్డ్ డిఎస్పి కి సముచిత స్థానం ఉండడంతో వాల్మీకులంతా ఆయన నడిచే బాటలో నడుస్తుండడంతో టిడిపికి 2024 ఎన్నికల్లో సేవలు అందించాలని కోరుతూ చల్లా రామచంద్రారెడ్డి రిటైర్డ్ డిఎస్పిని పుంగ నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వాల్మీకి సంఘం అధ్యక్షులుగా నియమించి నియా మక పత్రాన్ని అందించడం జరిగింది ఈ సందర్భంగా నియమింపబడిన రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ మాట్లాడుతూ రాబోయే మే 13న జరిగే ఎన్నికల్లో చల్లా రామచంద్రారెడ్డి గెలుపు కోసం వాల్మీకులంతా ఒకే తాటిపైకి వచ్చి శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు నాకు నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షులుగా ప్రకటించిన చల్లా రామచంద్రారెడ్డికి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు పుంగనూరు నియోజకవర్గాన్ని గెలిపించి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇద్దామని నాయకులు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిరెడ్డి పోలీస్ గిరి శ్రీనివాసులు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పెరిగిన ఉత్తీర్ణత శాతం

విశాలాంధ్ర - చిత్తూరు : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రామకుప్పం మండల పరిధిలో విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని మండల విద్యాశాఖాధికారి మహబూబ్ బాషా తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన పది పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యా ర్థులు ప్రతిభ కనబరిచి ఆరు మంది 540 పై చిలుకు అదేవిధంగా పదహారు మంది 500 మార్కుల పై చిలుకు సాధించి 98 శాతం ఉత్తీర్ణత తో ముందున్నారని జెడ్పీ బాలుర మరియు బాలికల పాఠ శాలలో విజలాపురం కొంగనపల్లి, బల్లలో చదువు తున్న విద్యార్థినీ విద్యార్థులు 81 శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఎక్కువ మార్కులు సాధించిన అఫ్రిన్, స్వాతి, అనసూయ, దివ్య, తయ్యిబా, వనితలకు మండల విద్యాశాఖా ధికారి మహబూబ్ బాషా మరియు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

సూళ్లూరుపేటలో రెండు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: 121-సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం 1.ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీ నెలవల జగదీష్ 2. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిగా కన్నంబాకం హరి కృష్ణ నామినేషన్ పత్రాలు సులూరుపేట రిటర్నింగ్ అధికారి చంద్ర మునికి అందజేసినారు.

నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

గాలి భానుప్రకాష్ తరపున రెండో సెట్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ తరపున పుత్తూరు మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య బలపరుస్తూ నగరి ఎమ్మార్వో కార్యాలయంలో రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డి.రవికుమార్, వేపగుంట ప్రధాన కార్యదర్శి ఆరవ.బాలాజీ, లాయర్ డి.శేషాచలం పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధి టీడీపీ హయాంలోనే

మైనారిటీలంతా టీడీపీ వైపే టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ముస్లింల అభివృద్ధి టిడిపి హాయంలోనే జరిగిందని ముస్లిం మైనార్టీ లందరూ టిడిపి వైపే ఉన్నారని ఏపీలో టిడిపి జనసేన బిజెపి కూటమి కీ వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపో తున్నారని టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి షాకీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా షాకిర్ అలీ మాట్లాడుతూ ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి కూటమికి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి అధికార పార్టీ నేతలు తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడ గెలుస్తుందోనని, కూటమి అధికారంలోకొస్తే మైనారిటీలకు అన్యాయం జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల వైకాపా ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి ఎలాంటి మేలు జరగలేదని గతంలో ముస్లిం మైనార్టీలకు మేలు జరిగిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వం హయంలోనే న్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గడచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడిందన్నారు. ముస్లిం మైనారిటీలకు అండ దండగా నిలిచిన కూటమి అభ్యర్థులను ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిపించుకుని విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ముస్లిం సోదరులను సొంత సోదరులుగా ఆదరిస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మే 13న జరగనున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

ఘనంగా చండీయాగం

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు పౌర్ణమి సందర్భంగా చండియాగం వేద పండితులచే అత్యంత వైభవముగా నిర్వహించుట జరిగినది. ఉభయకర్తలుగా శ్రీసిటీ, సన్నారెడ్డి రవీంద్ర రెడ్డి– మమత వ్యవహరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రవీంద్ర సన్నారెడ్డికి శాలువా పూలమాలలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలక మండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర–కోట: మండల పరిధిలోని మద్దాలి పిఎస్ నెంబర్ 191 పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీవో శంకరయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈనెల 25వ తేదీలోగా పోలింగ్ కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అలాగే తాగునీరు,విద్యుత్ వంటి సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మద్దాలికండ్రిక గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐదో రోజు మూడు నామినేషన్లు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఐదవ రోజైన మంగళవారం ముగ్గురు నామినేషన్లు దాఖలు చేసినట్లు శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. డాక్టర్ పోతుగుంట గురవయ్యనాయుడు (కాంగ్రెస్), బియ్యపు శ్రీపవిత్ర (వైసీపీ), మన్నసముద్రం నాగరాజు (స్వతంత్ర) అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

చింతా మోహన్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర–వెంకటగిరి: ఇండియా కూటమి. ఉమ్మడి అభ్యర్థిగా తిరుపతి పార్లమెంటుకు పోటీ చేయుచున్న కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ వెంకటగిరి క్రాస్ రోడ్ లో ప్రచారాన్ని నిర్వహించారు ప్రతి షాపు వద్ద కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు జాతీయస్థాయిలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారం కోసం పోటీపడుతున్నాయని ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. తమ మేనిఫెస్టోలో ప్రతి మహిళా అకౌంట్లో ఒక లక్ష రూపాయలు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ గిట్టుబాటు ధర వచ్చే విధంగా చట్టాన్ని తీసుకొని వస్తామని విద్యా వైద్యంపై దృష్టి సారించి వాటిని పేద ప్రజలకు మరింత చేరువ ఎలా చేస్తామని తెలిపారు ఇల్లు లేని పేద కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఇంటి నిర్మాణం కోసం అందిస్తామని విద్యార్థుల స్కాలర్షిప్లను పెంచి వారికి సకాలంలో అందజేస్తామని.

టీడీపీలో చేరిన చంద్రగిరి వైసీపీ నేతలు

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి పట్టణం, భారతి నగర్ కి చెందిన వైసీపీ నాయకులు రంగారెడ్డి, గురుమూర్తి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణామూర్తి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కుమార్ రెడ్డి, గీత, జయంతి, సావిత్రి, అపర్ణ, హంసవేణి, జ్యోతిప్రియ, సాయికుమార్, భువనేశ్వరి తదితరులు మంగళవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి నాని సాదరంగా ఆహ్వానించారు.

ఆరణి నిప్పుల్లో దూకి ఆరోపణలు చెయ్యాలి

వైసిపి యువజన విభాగం ధ్వజం

విశాలాంధ్ర – తిరుపతి : ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబంపై జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపణలు చేసే ముందు శ్రీరాముడు అనుమానిస్తే ఆయన సతీమణి సీతమ్మ నిప్పుల్లో దూకి పాతివ్రత్యాన్ని నిరూపించుకున్నట్లు చేసే ఆరోపణలలో నిజాలుంటే అగ్నిగుండ ప్రవేశం చేసి వైసిపి నేతలను విమర్శించాలని వైకాపా యువ నేతలు అజయ్ కుమార్ , పసుపులేటి సురేష్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ బిజెపి , టిడిపి , జనసేన ఈ మూడు కండువాలు కప్పుకొని తాను నీతివంతుడునని ఆరని అబద్ధాల ఆరోపణలను చేయడం సిగ్గుచేటన్నారు. ఈ మూడు పార్టీలు ఎన్ని డ్రామాలు ఆడినా వీరికి ఓటమి తప్పదన్నారు. రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరు కండి

విశాలాంధ్ర – చంద్రగిరి: సాధారణ సర్వసభ్య సమావేశము 29వ తేది సోమవారము ఉదయం 10.30 గంటలకు చంద్రగిరి నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరము నందు నిర్వహించుటకు నిర్ణయించినందున అందరు తప్పక హాజరు కావలసినదిగా ఎండిఓ వివి సూర్య సాయి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య కార్య నిర్వహణాధికారి జిల్లా పరిషత్ ఉత్తర్వుల మేరకు ఈ సమావేశం సోమవారం ఉదయం 10.30 గంటలకు చంద్రగిరి నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరము నందు అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్, చంద్రగిరి అధ్యక్షతన జరుపుటకు నిర్ణయించడమైనదని తెలిపారు.

టీడీపీలోకి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైవైస్ ఛైర్ పర్సన్ అబీదా... ఆమె భర్త, మాజీ కో–ఆప్షన్ సభ్యులు నజీర్ సుమారు 500మంది అనుచరులతో మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్, కోలా ఆనంద్, విజయకుమార్, రాంబాబు నాయుడు, దశరథాచారి, బీజేపీప్రసాద్, షాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు. కాగా టీడీపీలో మాజీ కౌన్సిలరు మహబూబ్ బాషా కూడా చేరారు.

'పది'లో దేరంగుల బృహతి ప్రతిభ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాల నిర్వాహకులైన దేరంగుల శ్రీధర్, శోభ దంపతుల కుమార్తె దేరంగుల బృహతి విశేష ప్రతిభ కనబరచింది. బృహతి 600గాను 567 మార్కులు సాధించి విశ్వభారతి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. బృహతి తెలుగులో 99. హిందీ 96, ఇంగ్లీషు 98, గణితం 100, సైన్సు 96, సోషియల్ 99 వంతున మార్కులు సాధించింది. బృహతిని ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు. కాగా విశ్వభారతి పాఠశాల విద్యార్థులు వి.తేజేష్ 567, ఎం.వెంకటేష్ 563, ఈ. లిఖిత ప్రియ 560మార్కులు సాధించారు. వీరినికూడా పాఠశాలనిర్వాహకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

గోపాలన్నలా ప్రశాంత పాలన అందిస్తాం

-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలా ప్రశాంత పాలన అందిస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 25, 26వ వార్డుల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే వచ్చే నెల 13వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 23, 25,26వ వార్డుల పరిధిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర, దేశ అభివృద్ధి ఎన్డీయే కూటమికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత కోలా ఆనంద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మాజీ కౌన్సిలర్లు దుర్గా, మునికృష్ణ, గుర్రప్పశెట్టి, కిట్టు, వినయ్, యస్వంత్, దినేష్, హరిబాబు, అశోక్, వజ్రం కిషోర్, సాయి, వంశీ, కమల్, మోహన్, బీజే ప్రసాద్, బాలాజీ, ముని, జనసేన నాయకులు కొట్టె సాయి, మహేష్, కుమార్, చక్రధర్, బీజేపీ నేతలు కండ్రిగ ఉమ, ఢిల్లీబాబు, సుబ్రహ్మణ్యం రెడ్డి, అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవ వార్డ్ లో వైసీపీ నాయకుల ప్రచారం

విశాలాంధ్ర – వెంకటగిరి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా వెంకటగిరి మున్సిపాలిటీ ఐదవ వార్డులో ప్రచార వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించి వెంకటగిరి నియోజకవర్గ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మరియు తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి అత్యధిక, మెజారిటీతో గెలిపించుకోవాలని కోరడం జరిగింది.

ముత్యాలమ్మ జాతర ప్రారంభం



విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో వెలసిన ముత్యాలమ్మ జాతర మంగళవారం ప్రారంభమైంది. ఈ జాతర మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. మొదటి రోజున ఉదయం 8గంటలకు కలశ పూజ, అంబలి నైవేద్యం... 9గంటలకు గెరిగ కలశ ఉత్సవం, గ్రామ పొంగళ్లు... మధ్యాహ్నం 2గంటలకు మైలు ముగ్గు, సాయంత్రం 4గంటలకు శేష పాన్పు ముగ్గు, ఆ తరువాత కొలువు, గంగ పెట్టె ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

గాండ్ల కులస్తుల సాధికారిత చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: గాండ్ల కులస్తుల సాధికారిత చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ స్కిట్ కాలేజ్ చైర్మన్ వంజవాకం గురుదశరథన్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేట తొమ్మిదవ వార్డులో గాండ్ల కులస్తుల ప్రచారంలో భాగంగా మాజీ కౌన్సిలర్ చెంజిగరం సుప్రజ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి గాండ్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, స్కిట్ కళాశాల మాజీ చైర్మన్ వంజవాకం గురుదశరథన్ ముఖ్య అతిథిగా పాల్గొని వినాయక స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం చంద్ర బాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన గాండ్ల, తెలికుల బిసి డిక్లరేషన్ లో గాండ్ల, తెలికుల సంక్షేమం, అభివృద్ధికి ప్రకటించిన హామీలను వివరిస్తూ, ఆ కరపత్రాలను గాండ్ల కులస్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన గాండ్ల కులస్తులతో మాట్లాడుతూ చంద్రబాబుతోనే గాండ్ల కులస్తుల సాధికారత సాధ్యమని, రాబోయే శాసనసభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బలపరిచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సాధికార సమితి మిన్నల్ రవి, 9వ వార్డు ఇంచార్జ్ చెంజిగరం వేలు, గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ గాండ్ల గిరిధర్, నాదముని, ఏర్పేడు మండలం మాజీ ఎంపీపీ గాండ్ల మురుగన్, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు వంకాయల గాండ్ల సిద్దులయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నింద్ర సుధాకర్, గాండ్ల పాండు, గాండ్ల గిరి, గౌరీ, గీత, ధనలక్ష్మి, శాంతమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అన్ని వర్గాల అభివృద్ధి

విశాలాంధ్ర-కోట:రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని కూటమి నాయకులు పేర్కొన్నారు. కోట పంచాయతీ పరిధిలోని ఆకుతోటదిబ్బ,గమల్లపాలెం ప్రాంతాలలో మంగళవారం టిడిపి,బీజేపీనాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకొంటే యువత, మహిళలు,రైతులు, చేనేతకార్మికులు, చేతివృత్తులు తదితర వర్గాలవారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్,జిల్లా కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి,బీసీ సెల్ కార్యదర్శి తీగల.సురేష్ బాబు, షేక్ నౌషాద్,నాయబ్,పోలమ్మతల్లం శ్రీనివాసులు, బిజెపి మండల కన్వీనర్ డాక్టర్ రమేష్ బాబు,నిఖిల్ పరుశురాం, బాబు,అంబరీశా,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి మరో అవకాశం ఇవ్వండి :బియ్యపు శ్రీవాణిరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే నెల 13వ తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి మరో అవకాశం ఇవ్వాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని వీఎంపల్లెలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈపథకాలు కొనసాగాలంటే మరోసారి వైసీపీకి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పసల కుమారస్వామి, పసల సురేష్, పసల సుమతమ్మ, పసల కృష్ణయ్య, పసల రామచంద్రయ్య, పసల రమణయ్య, ప్రసాద్ సాయి, కమలాకర్,ఈశ్వరయ్య,నాగరాజు, యుగంధర్, గంగయ్య పాల్గొన్నారు.

శ్రీనన్న ఆధ్వర్యంలో రామన్న కోసం కదిలిన కలపాడు

విశాలాంధ్ర - వెంకటగిరి: తిరుపతిజిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి మండలం కలపాడు గ్రామంలో నారిబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇది ఎన్నికల ప్రచార కార్యక్రమమా లేక రామన్న విజయోస్తావ జైత్రయాత్రన అనేలా చిన్న పిల్లలు నుంచి ముసలి వాళ్ళ వరకు మహిళలు, యువత,కలపాడు గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్పంచుతో సహా సుమారు గ్రామస్తులు అందరూ రామన్న సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి రామన్న, మస్తాన్ యాదవ్ కలిమిలి రాంప్రసాద్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీపీ తనూజా శివ రెడ్డి ,మండల వైస్సార్సీపీ కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం - ఆరోగ్యకరమైన వంటకాలతో జబ్బులు దూరం - ఎం.సి.వి.ప్రసాద్

విశాలాంధ్ర - చంద్రగిరి: సేంద్రియ వ్యవసాయం ఆరోగ్యకరమైన వంటకాలతో జబ్బులు దూరం అవుతాయని పకృతి వనం హైదరాబాద్/మదనపల్లి కి చెందిన ఎం.సి.వి ప్రసాద్ తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఉత్పత్తులు అంశం పై మోహన్ బాబు విశ్వవిద్యాలయం వ్యవసాయ విభాగము అవగాహన కల్పించారు. వైద్య అనుబంధ విభాగ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎం.సి.వి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణం లో గాలి, నీరు, వాతావరణం, మన ఆహారం కలుషితమై వివిధ రకాల జబ్బులకు లోనవుతున్నారు. మన దేశం లో అనాదిగా పండించే స్థానిక పంటలను మరచి మన ఆహారం లో కూడా చాల మార్పులు జరిగి, చాలా పిన్న వయసు లోనే కాన్సర్, మధుమేహం, రక్తహీనత, ఊబకాయం వంటి జబ్బులకు గురవుతున్నారు. పిల్లలు శరీర శ్రమ లేక వివిధ రకాల క్రొత్త (దిగుమతి చేసుకున్న) ఆహారములకు అలవాటై వివిధ రకాల రుగ్మతలకు లోనవుచున్నారు. ఈ విపత్తు నుండి బయట పడేందుకు ప్రతి విద్యార్థి/ విద్యార్థిని, మన ప్రాంతం లో పండే పంటలు, వాటి ద్వారా తయారు అయినా మన ప్రాచీన వంటకాలు / ఆహార పదార్థాలు (నువ్వుల లడ్డు, చలిమిడి ముద్దా, పేల పిండి, గానుగ ఆడించిన నూనెలు, ప్రాంతీయంగా తయారు చేసుకున్న బెల్లము, వేరుశెనగ పప్పుుండలు, చిక్కీల మొ.నవి) మరియు రాగి ముద్ద, జొన్న సంగటి / రొట్టె, కంది పప్పు మొ.? పదార్థాలను మన ఆహారం లో భాగంగా చేసుకోవాలని తెలియచేసారు. ఈ విధమైన పద్ధతులను పాటించడం వలన ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా వుండి ఆరోగ్యకరమైన సమాజం నిర్మించేందుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ. నాగరాజ రాంరావు అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ డా.కె సారధి, ప్రొ.ఈశ్వరయ్య, డా.శ్రీనివాసులు, డా. టి గిరిధర కృష్ణ, డా. సాంబశివ రావ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో దొంగలు హల్ చల్ .ఒకే రాత్రి 3 ఇండ్లలో చోరీ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో సోమవారం రాత్రి దొంగలు హల్ చల్ చేస్తూ వరుసగా మూడిళ్లలో చోరీ చేశారు. చంద్రగిరి పాతపేట ముకుంద వీధిలోని యారాసి నర్మద తన ఇంటికి తాళాలు వేసుకుని పక్క వీధిలో ఉన్న తన తండ్రి గారి ఇంటిలో రాత్రి బస చేసింది. ఉదయం లేచి తన ఇంటికి వచ్చి చూడగా తలుపు తెరిచి ఉండటంతో ఆమె పరిశీలించగా బీరువాలు తెరిచి అందులో ఉంచిన సుమారు 143 గ్రాముల బంగారు ఆభరణాలు మూడు కిలోల వెండి వస్తువులను దొంగలు దొంగలించుకుని వెళ్లారు. పక్క పక్కనే ఉంటున్న ఎం. పుణ్యవతి మిద్దెపై నిద్రిస్తుండగా దొంగలు తాళాలు పగలగొట్టి ఆ ఇంటిలో ఉండిన కొద్దిపాటి బంగారు, నగదును దోచుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. పుణ్యవతి ఇంటికి ఎదురుగా ఉంటున్న విజయ ఇంటిలోకి చొరబడి సుమారు కిలో బరువు గల రెండు దీప స్తంభాలు చోరీకి గురైనట్లు బాధితురాలు తెలిపింది. ఎస్సై అనిత వేలిముద్ర నిపుణులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. యా రాసిన నర్మదా సోదరుడు గిరిధర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాలంటీర్ల రాజీనామాలు ఆపాలి

రామచంద్ర యాదవ్ వేసిన పిటిషన్కు స్పందించిన హైకోర్టు!

విశాలాంధ్ర-పుంగనూరు: వాలంటీర్ల రాజీనామాలు ఆమోదించవద్దు .. హైకోర్టులో రామచంద్ర యాదవ్ కీలక పిటిషన్ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ముగిసే వరకూ వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పుర పాలక శాఖ కమిషనర్, గ్రామ సచివాలయ ముఖ్య కార్యదర్శులను ఆదేశిం చాలని కోరుతూ భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) అధినేత రామచంద్ర యాదవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈసీ నిబంధనల మేరకు వాలంటీర్లు రాజకీయ పార్టీ నేతలతో ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడం గానీ, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏజెంట్ లుగా ఉండటానికి కానీ వీలు లేదు. కానీ చాలా మంది వాలంటీర్లు అధికార పార్టీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నారు. దీంతో అలా పాల్గొంటున్న వాలంటీర్లను అధికారులు సస్పెండ్ చేశారు. స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎన్నికల ప్రచారాల్లో ఈ నేపథ్యంలో అధికార పార్టీ నేతల ఆదేశాలతో వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేసి ఆ పార్టీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నారు. రాజీనామా చేసిన వాలంటీర్లను ఎన్నికల ఏజెంట్ లుగా నియమించుకోవాలని అధికార పార్టీ అభ్యర్థులు యోచిస్తున్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా లబ్ధిదారుల కుటుంబాలతో వాలంటీర్లు మమేకం అవుతూ వస్తున్నందు వల్ల ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉండటంతో ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. దీంతో బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఉమేష్ చంద్ర వాదనలు వినిపించారు. హైకోర్టు కీలక ఆదేశాలువాలంటీర్లు అధికార పార్టీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారని ఈసీ ఇప్పటికే నిర్ధారించిందని, ఈ దశలో వారి రాజీనామాలు అంగీకరిస్తే ఆ పార్టీకి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. వాలంటీర్లు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని, 50 ఇళ్లకు ఒక వాలంటీర్ కాబట్టి వారి ప్రభావం ఉండనుందని, వారి రాజీనామాలు ఆమోదించవద్దంటూ ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. ఈ వాదనలు విన్న హైకోర్టు.. కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకూ ఎంత మంది వాలంటీర్లు రాజీనామా చేశారో వివరాలు ఇవ్వాలని కోరింది. రాజీనామాలు ఎంత మంది చేశారు..ఎంత మంది వాలంటీర్లు రాజీనామా చేయకుండా ఉన్నారో తెలపాలని కోరింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ప్రధాన రాజకీయ పక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఈ తరుణంలో రామచంద్ర యాదవ్ ఒక అడుగు ముందుకు వేసి ఎంతో ప్రయోజనకరమైన ఈ పిటిషన్ ను దాఖలు చేశారు.

నెల్లూరు పార్లమెంటు స్థానానికి కంకణాల నామినేషన్

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరు పార్లమెంటు స్థానానికి గూడూరుకు చెందిన కంకణాల పెంచలనాయుడు మంగళవారం నామినేషన్ వేశారు. ఈయన గూడూ రులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి బీజేపీ అభిమానిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు స్థానానికి ఉమ్మడి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బరిలో ఉండగా అదే స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా కంకణాల పెంచలనాయుడు తమ నామినేషన్ పత్రాన్ని నెల్లూరు కలెక్టర్ హరి నారాయణన్ కి అందించారు.

జన సంద్రంతో పోటెత్తిన రహదారులు

విశాలాంధ్ర - గూడూరు : వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ ఘట్టానికి జనం పోటెత్తారు. పుర వీధులు జనసంద్రంగా మారాయి. సత్రంవీధి నుండి మొదలైన ర్యాలీ బజారువీధి, గాంధీ బొమ్మ, బొద్దు చౌక, సంగం థియేటర్ కూడలి మీదుగా ఆసుపత్రి రోడ్డు, పాతబస్టాండు, సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపం వరకు కొనసాగింది. ఈ భారీ ర్యాలీలో అభ్యర్థి మురళీధర్ తో పాటు స్వచ్ఛాంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,ఎల్లసిరి గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని గూడూరు, కోట, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు మండలాలను భారీ సంఖ్యలో పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛాంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పరిశీలకులు ఎం.ఆర్.సి రెడ్డి, చేవూరు విజయమోహన్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు యామిని, బొమిడి శ్రీనివాసులు, నాగులు, నరేంద్ర రెడ్డి, కోడూరు కల్పలత, గూడూరు శ్రీనివాసులు రెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బజారువీధి, గాంధీ బొమ్మ,బొద్దు చౌక,సంగం థియేటర్, ఆసుపత్రి రోడ్డు, పాతబస్టాండు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. తప్పెట్లు, తీన్మార్ బ్యాండ్, కీలు గుర్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అడుగడుగునా బాణా సంచా పేలుస్తూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. డీజే పాటలకు యువతీ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పలు కూడళ్ళ ప్రాంతాల్లో నాయకులు తాగునీటి వసతి కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా నామినేషన్ ఘట్టం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్ చక్రవర్తి, సురేష్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, కోదండ రామయ్య, సాయి,బాలిబోయిన రమేష్, షంషీర్, ఇమ్రాన్, హాషిమ్, పెంచల్ రెడ్డి, బుజ్జి, రుదీప్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్ మై దర్శన్ సేవలను సద్వినియోగం చేసుకోండి - మేనేజర్ సోమరాజు

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రయాణికుల ఆధ్యాత్మిక దృష్ట్యా ప్రవేశపెట్టిన బుక్ మై దర్శన్ సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ మేనేజర్ సోమరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అనుసంధానం తో సోమవారం తిరుపతి శ్రీనివాసం కాంప్లెక్స్ నుండి 18మంది ప్రయాణికులు ఒంటిమిట్ట రాముల వారి ఆలయమునకు దర్శనానికి వెళ్లడం జరిగినదని ఆయన తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా ఒంటిమిట్ట లో జరిగే రాముల వారి కల్యాణ మహోత్సవం కు బుక్ మై దర్శన్ సంస్థ అతి తక్కువ రు.600/- ధర కే సేవ దృక్పథమే లక్ష్యం గా పంపించడం జరిగిందన్నారు.16వ శతాబ్దానికి చెందినటువంటి ఈ పురాతన ఆలయం కు శ్రీ రాముడు చంద్రుని కి ఇచ్చిన వరం కారణంగా పండు వెన్నెల్లో కల్యాణ మహోత్సవం జరగడం ఆనవాయితీ గా జరుగుతున్నది. ఏ పి టూరిజమ్ తిరుపతి డివిఎమ్ గిరిధర్ రెడ్డి సిబంది ప్రసాద్, ప్రదీప్, సూర్య నారాయణ తదితరులు ప్రయాణికుల ఆధ్యాత్మిక దృష్ట్యా బుక్ మై దర్శన్ సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అనుసంధానం తో సోమవారం తిరుపతి శ్రీనివాసం కాంప్లెక్స్ నుండి 18 మంది ప్రయాణికుల తో ఒంటిమిట్ట శ్రీ రాముల వారి ఆలయమునకు దర్శనానికి పంపించడం జరిగినది. ఏ పి టూరిజం ప్రతి సంవత్సరం ఈ విధంగా సేవ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ప్రాంతాన్ని ఏక శిలా నగరం అని కూడా అంటారన్నారు. అతి తక్కువ ధర లో భోజన, సకల సదుపాయాలతో సేవ దృక్పథమే లక్ష్యంగా గైడ్ సహాయంతో పంపించడం జరుగుతుందన్నారు. అలాగే నందలూరులో ఉన్న మహావిష్ణు ఆలయం కూడా ఈ ప్యాకేజీలో ఉండటం విశేషం అని తెలిపారు. ఏ పి టూరిజం తిరుపతి డి వి.యమ్ గిరిధర్ రెడ్డి, సిబ్బంది ప్రసాద్ (సిఆర్ఎం), ప్రదీప్, సూర్య నారాయణ, బత్తమ్మ, బుక్ మై దర్శన్ సంస్థ నుండి, దామోదర్, కిషోర్, ప్రేమ కుమార్, నవీన్, ఈశ్వర్ ల ప్రోత్సాహం తో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిపించామన్నారు.

భూమన అభినయ్, గురుమూర్తిని ఆశీర్వదించండి

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మంగళవారం ఉదయం...స్థానిక 13 వ డివిజన్,141, 142, 145 పోలింగ్ బూత్‌ల పరిధిలో డివిజన్ కార్పొరేటర్ కోటూరు ఆంజినేయులు స్థానిక ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్, పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తిని ఆశీర్వదించాలని కోరారు. జగనన్న సంక్షేమ పథకాల గురించి ఆరాదీస్తూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పథకాలు రెట్టింపు స్థాయిలో అందుతాయని హామీ ఇచ్చారు. ఇంకా పెన్షన్లు, ఇంటి పట్టాలు ఇస్తామని భూమన కరుణాకర రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్ ఎస్.కే.బాబు, మాజీ కౌన్సిలర్ అమ్ములమ్మ , వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి,మల్లం రవిచంద్రా రెడ్డి, రాపూరి ప్రసాద్, కోటూరు శశి, బిట్టు సాయి, చిన్నా, కోటూరు సూర్యనారాయణ, మునీశ్వరమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.21వ డివిజన్ లో...స్థానిక 21 వ డివిజన్ 257,258,359,260, 261,262 పోలింగ్ బూత్ ల పరిధిలో నాయకులు వీర అనిల్ ఆధ్వర్యంలో భూమన కరుణాకర రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి, భూమన అభినయ్, గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమిని చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష, నాయకులు చిరంజీవి, తిమ్మారెడ్డి, మల్లం రవికుమార్‌రెడ్డి, కుమార్, నాగరాజ, సుబ్రమణ్యం, మనోహర్ రెడ్డి, జీవన్, కుమార్, మల్లం రవి చంద్రారెడ్డి పాల్గొన్నారు.ఒకటవ డివిజన్ లో.. స్థానిక ఒకటవ డివిజన్.. 224 పోలింగ్ బూత్ పరిధిలో టీటీడీ చైర్మన్,తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ...కార్పొరేటర్ ఆదం రాధాకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష,నాయకులు ముచ్చుక్కాయల బాబు యాదవ్,సుశీలమ్మ,ప్రసాద్ యాదవ్, శివ ప్రసాద్ యాదవ్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

భారీ ర్యాలీతో ఆరణి శ్రీనివాసులు నామినేషన్

విశాలాంధ్ర-తిరుపతి : తెలుగుదేశం... బిజేపి బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు భారీ ర్యాలీ తో నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, మబ్బు దేవ నారాయణ రెడ్డి, జెబి శ్రీనివాస్, కోడూరు బాలసుబ్రమణ్యం, పులుగోరు మురళీ, ఊకా విజయ్ కుమార్, చినబాబు, దంపురి భాస్కర్ యాదవ్, శ్రీధర్ వర్మ, అన్నా రామకృష్ణ, కార్పొరేటర్ సంధ్యా యాదవ్, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్ లేదు, కంకణాల రజనీకాంత్, బిజేపి నాయకులు శాంతా రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, చంద్రప్ప, పొనగంటి భాస్కర్, సామంచి శ్రీనివాస్, పెనుబాల చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం యాదవ్, ముని సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్, పొలకల మల్లికార్జున్, ఆకేపాటి సుభాషిణి, కీర్తన, ఆనంద్, కిరణ్ రాయల్, బండ్ల లక్ష్మీపతి యాదవ్, గుత్తా నాగరాజు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామచంద్రుని కళ్యాణోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మేజర్ పంచాయతీ బౌండు వీధిలో వెలసిన శ్రీ హనుమాన్ సమేత సీత లక్ష్మణ కోదండ రామ స్వామి ఆలయంలో శ్రీరామన వమి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆలయంలో మూల విరాట్లకు ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించరు. ఉత్సవమూర్తులకు పాలు పెరుగు తేనె హరిద్రవం కూడిన స్నాపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఆలయ వద్ద సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతునికి ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి ఆలయం వద్ద వేద పండితులు మంత్రోచ్చారణ మంగళ వాయిద్యాలు మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించి, కళ్యాణోత్స వంలో పాల్గొన్న దంపతులందరికీ అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు పాలపరెడ్డి బాలకృష్ణారెడ్డి, కృష్ణవేణిమ్మ, శ్రీదేవి ప్రసాద్ రెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఫోటోప్రత్యేక అలంకరణలో స్వామివారు.

వైభవంగా ముగిసిన
శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయానికి సమీపంలో గల వసంతోత్సవ మండపంలో గత మూడురోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన సాలకట్ల వసంతోత్సవాలు మంగళవారం కన్నుల పండుగగా ముగిశాయి.తొలిరోజు, రెండవరోజు శ్రీ మలయప్ప స్వామివారు తన ఉభయదేవేరులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొనగా చివరిరోజున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పతో బాటుగా శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివారు, శ్రీరుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది.మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఒకే వేదికపై సమస్త మూలవరులను దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించారు. అదేవిధంగా ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడుసేవను టీటీడీ రద్దు చేసిందిఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో ఏవి ధర్మా రెడ్డి దంపతులు, జేఈఓ గౌతమి, సివిఆర్వో డా.టి.రవి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఐఐటీలో ప్రపంచ పుస్తక దినోత్సవం

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు సమీపంలోని ఐఐటీలో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పుస్తక విక్రేతలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. సైన్స్, ఇంజినీరింగ్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ విభాగాల్లో ఇటీవలి పోకడలపై దాదాపు ఐదు వేల పుస్తకాలను ఇందులో ప్రదర్శించారు. పుస్తకాల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ పుస్తక ప్రదర్శనను ప్రొఫెసర్ రఘురామరాజు (చైర్మన్, లైబ్రరీ), డాక్టర్ అరుణ్ కె మన్నా (కన్వీనర్, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ) సమక్షంలో ఐఐటీ తిరుపతిలోని అడ్మినిస్ట్రేషన్, ఫైనాన్స్ డీన్, యాక్టింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎస్ఎంఎస్ రాఘవరావు ప్రారంభించారు. ఇందులో డిప్యూటీ లైబ్రేరియన్ ప్రశాంత కుమార్ బెహెరా, షమీర్ ప్రమోద్ కుమార్, మహదేవ్ షాహాజీ మోహితే, అల్కా శశికుమార్, హరిసాయిప్రియ, షిన్సా, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానం

విశాలాంధ్ర - పలమనేరు : ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానమని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసి నాథం నాయుడు తెలిపారు మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకొని కళామందిరంలో పుస్తకమే నిజమైన స్నేహం అనే అంశంపై సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు వేసవి సెలవుల్లో పిల్లలకు మంచి కథల పుస్తకాలను అందించి చదివించడం వల్ల చదివే ఆసక్తి పెరుగుతుందన్నారు పుస్తకాలు చదివే అలవాటును పిల్లలకు నేర్పితే వారిని ఉన్నతులుగా ఉన్నతులుగా తీర్చిదిద్దే పని పుస్తకాలు చూసుకుంటా యన్నారు కథల పుస్తకాలు చదివించడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు అందుకోసమే తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో లక్ష 50 వేల పుస్తకాలు పంచిపెట్టడం జరిగిందన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న పిల్లలకు సంస్థ కార్యదర్శి పుష్ప వివిధ రకాల కథల పుస్తకాలు అందించారు.

చంద్రబాబు చేతుల మీదుగా
బీ-ఫామ్ అందుకున్న అమర్

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు నియోజ కవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా భరిలో దిగుతున్న మాజీ మంత్రి అమరనాథ రెడ్డికి పార్టీ బీ-ఫామ్ ను జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అందించారు. ఇప్పటికే చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని అభ్యర్థులు రెండ్రోజుల క్రితం తమ బీ-ఫామ్ లను విజయవాడలో జరిగిన సమావేశానికి హాజరై తెచ్చుకోవడం జరిగింది. అయితే నామినే షన్ ప్రక్రియలో భాగంగా అమరనాథ రెడ్డి సమావేశానికి వెళ్ళలేకపోయారు. పలమనేరులో సోమవారం తన నామినేషన్ ప్రక్రియను అట్టహా సంగా ఆయన ముగించుకున్నారు. దీంతో విజయన గరం జిల్లా శృంగవరపు కోటలో పర్యటిస్తున్న చంద్రబాబును మంగళవారం కలసి తన బీ-ఫామ్ ను ఆయన తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంచి మెజారిటీతో గెలవాలని అమర్‌నాథ్‌రెడ్డికు చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేసారు.

చంద్రబాబు హామీలతో ప్రజలు మోసపోవద్దు

- నూకతోటి రాజేష్ నామినేషన్ దాఖలు ర్యాలీలో మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర మంత్రి రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.మంగళవారం సత్యవేడు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా నిర్వహించిన భారీ ర్యాలీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద మంత్రి పెద్దిరెడ్డి ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతో మరో మారు రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు నాయుడు సిద్ధపడ్డట్టు ఆరోపించారు. గతంలో రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి ఆచరణలో చేయలేకపో వడాన్ని ఆయన గుర్తు చేశారు.ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా చంద్రబాబు నెరవేర్చిన పాపాన పోలేదన్నారు.పైగా ఆదిమూలంకు ఇక్కడ అసెంబ్లీ సీటు కేటాయిస్తే ఓడిపోతారని తమ పార్టీ భావించి నిరాకరిస్తే రాత్రికి రాత్రి అక్కున చేర్చుకుని ఆయనకు చంద్రబాబు టికెట్ కేటాయిం చారన్నారు. తనపై బురదజల్లే ముందు కుప్పంలో గెలిచి బయటపడాలని మంత్రి పెద్దిరెడ్డి చంద్రబాబుకు సూచించారు. అయితే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలు ఎన్నో అమలు చేసామన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ క్రమం తప్పకుం డా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కరోనా విపత్కర సమయంలో కూడా ఏ పథకాన్ని ఆపలేదన్నారు. నగదు బదిలీ ద్వారా ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకం సొమ్మును జమ చేశామన్నారు.ఈ నేపథ్యంలో ఉత్తమ పార్లమెంటేరియన్ డాక్టర్ గురుమూర్తిని,ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ తన తల్లి కుతూహలమ్మ ఆశయాలకు అనుగుణంగా,మంత్రి పెద్దిరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ తనకు మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అంతకుమునుపు ఎంపీ గురుమూర్తి,ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ పార్టీ నాయకులతో కలిసి సత్యవేడు పట్టణం శ్రీకాళహస్తి మార్గంలోని సాయిబాబా గుడి వద్దకు చేరుకున్నారు.అక్కడ పూజలు నిర్వహించిన తర్వాత జన సందోహం మధ్య ర్యాలీ బయలు దేరింది.ర్యాలీలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. సాయిబాబా గుడి వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వరకు కొనసాగింది.ఈ క్రమంలో మంత్రి పెద్దిరెడ్డితో పాటు అభ్యర్థులు ఇరువురు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ సాగింది.నియోజకవర్గం అన్ని మండలాల నుంచి జనం భారీ సంఖ్యలో తరలిరావడంతో నేతాజీ రోడ్డు,శ్రీకాళహస్తి మార్గం,ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో జనంతో కిక్కిరించిపోయింది.తదనంతరం వైఎస్ఆర్ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తన అనుచరులు నలుగు రితో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. నియోజవర్గ ఎన్నికల అధికారి నరసింహులు,సహాయక ఎన్నికల అధికారి రామాంజనేయులుకు తమ నామినేషన్ పత్రాలు ఒక సెట్ దాఖలు చేశారు.అభ్యర్థి నూకతోటి రాజేష్ను బిరేంద్ర వర్మ ప్రతిపాదించగా మరో సెట్ నామినేషన్ పత్రాలను అభ్యర్థి నూకతోటి రాజేష్ దాఖలు చేయగా మునిచంద్రశేఖర్ రెడ్డి(బాలాజీ రెడ్డి) ప్రతిపాదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి,బెల్ట్ రమేష్,సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ రాకేష్,శ్యాం ప్రసాద్ రెడ్డి,రవి రెడ్డి,మస్తానమ్మ,సోమశేఖర్, గురవయ్య,మాధవరెడ్డి,దివాకర్ రెడ్డి,భాస్కర్ నాయుడు దామోదర్ నాయుడు, నియోజకవర్గంలోనే వివిధ మండలాల వైఎస్ఆర్సిపి కన్వీనర్లు అపరంజి రాజు,గవర్ల కిష్టయ్య, సొరకాయలు, చలపతి రాజు,దయాకర్ నాయుడు, పలువురు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.